పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

కోటపల్లి, మార్చి 26 : కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కోటపల్లి ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో అక్తర్ మహ్మమద్‌కు సర్వాయిపేట గ్రామస్తుడు భూక్యా సతీశ్ ఫిర్యాదు చేశాడు. ష్యూరిటీ పేపర్లకు డబ్బులు వసూళ్లతో పాటు గ్రామ పంచాయతీని పట్టించుకోవడం లేదని, ఈ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.

డంప్ యార్డును ఎత్తేయాలి

బెల్లంపల్లి, మార్చి 26 :పాత మున్సిపల్ కార్యాలయం ముందు రైతు బజార్ స్థలంలో ఏర్పాటు చేసిన డంప్ యార్డును ఎత్తివేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మణిరామ్ సింగ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ శివారులోని 170 ప్రభుత్వ స్థలంలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. ఈ డంప్ యార్డుతో చుట్టు పక్కల బస్తీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి చెత్త నిర్వహణకు చోటు లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా డంప్ యార్డు ఏర్పాటుకు ఎమ్మెల్యే వినోద్ చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.డీ, చాంద్‌పాషా, అంబాల మహేందర్, ఎం.పోషమల్లు, ఎన్.రాజన్న పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

నస్పూర్, మార్చి 26 : జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ, పీసీఆర్, పీవోఏ యాక్ట్ 1989 నందు కేటగిరి ఎఫ్‌లో ఐదుగురు అనధికార సభ్యులు షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు సభ్యత్వం కోసం కేటగిరి జీ నందు ముగ్గురు నాన్ అఫిషియల్ సభ్యులు స్వచ్ఛంద సంస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్న ఎస్టీలు కాకుండా ఉన్న జిల్లాకు చెందిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆసక్తి, అర్హత గల వారు తాము చేసిన సేవా కార్యక్రమాలతో కూడిన ఆధారాలు పేపరు క్లిప్పుంగులు, ఫొటోలు ఆధారాలతో ఏప్రిల్ 2లోగా కలెక్టరేట్‌లో షెడ్యూ ల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని తెలిపారు.

నవోదయకు ఎంపిక

చెన్నూర్, మార్చి 26 : నవోదయ పాఠశాలలో ప్రవేశాలకు నిర్వహించిన ప్రతిభ పరీక్షల్లో చెన్నూర్‌లోని శార్వాణీ నవోదయ, సైనిక్ కోచింగ్ సెంటర్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ చూపి సీట్లు సాధించారు. కోచింగ్ సెంటర్‌కు చెందిన మేడ సనాతని, జోడు హిమాన్షులు నవోదయ పాఠశాలలో ప్రవేశానికి ఎంపికయ్యారు. వీరిని కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ శ్రావణ్‌రెడ్డి, హెచ్‌ఎం మహేశ్, సిబ్బంది అభినందించారు.

నీటి సరఫరా చేయాలి

వేమనపల్లి, మార్చి 26 : మండలంలోని అన్ని గ్రామాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కుమార స్వామి సూచించారు. బుధవారం వేమన పల్లి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు, ఉపాధి హామీ పనులు, నర్సరీల్లో మొక్కల సంరక్షణపై పలు సూచనలు చేశారు. సమావేశంలో ఏపీవో సత్య ప్రసాద్, ఈసీ మధుకర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల దుకాణాల తనిఖీ

జైపూర్, మార్చి 26: మండలంలోని జైపూర్, శెట్‌పల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో ఎరువులు, విత్తనాల దుకాణాలను బుధవారం మండలస్థాయి టాస్క్‌ఫోర్స్ సభ్యులు తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యవసాయాధికారి మార్క్‌గ్లాడ్‌సన్, తహసీల్దార్ వనజారెడ్డి, ఎస్ఐ శ్రీధర్ తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్సులు మంజూరైన తేదీలను పరిశీలించారు. ఎరువుల మందుల రికార్డులను బిల్లుల, పీవోఎస్ మిషన్లను పరిశీలించారు. నాణ్యమైన ప్రభుత్వం అనుమతించిన ఎరువులను విత్తనాలనే వాడాలని సూచించారు. తెలియని వ్యక్తులకు, చిన్నపిల్లలకు పురుగుల మందులు విక్రయించరాదని సూచించారు. నాసిరకం విత్తనాలు, కల్తీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సూచించారు.

లక్షెట్టిపేట, మార్చి 26 : ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్ టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీ చేశారు. పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలు, ట్రేడర్స్ లలో నిల్వలను తనిఖీ చేశారు. నిర్ణిత ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సీఐ నరేందర్, తహసీల్దార్ దిలీప్ కుమార్, సంబంధిత అధికారులు

తాండూర్, మార్చి 26 : విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని బెల్లంపల్లి ఆర్డీవో హరి కృష్ణ ఫర్టిలైజర్ దుకాణాల యజమానులను ఆదేశించారు. తాండూర్ మండలంలోని ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణాలను బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ రెవెన్యూ, వ్యవసాయశాఖ, పోలీసు శాఖలకు చెందిన అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, తాండూర్ ఎస్ఐ డీ కిరణ్‌కుమార్, ఏవో సుష్మ, డిప్యూటీ తహసీల్దార్ వీవీఆర్‌కేడీ ప్రసాద్, ఆర్ఐ ఏజాజొద్దీన్ ఉన్నారు.

అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

ప్రశంసా పత్రం అందుకుంటున్న రాజలింగు

మందమర్రి, మార్చి 26: థాయిలాండ్ జరుగనున్న అంతర్జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి పల్లెం రాజలింగు ఎంపికయ్యాడు. ఇటీవల గోవాలో జరిగిన జాతీయ వెటరన్ బ్యాట్మింటన్ పోటీలలో పాల్గొన్న రాజలింగు 75 సంవత్సరాల విభాగంలో విజేతగా నిలిచి కాంస్య పథకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా రెండు సార్లు అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యానని, తనకు అవకాశం ప్రతిభ ఉన్నా ఆర్థిక స్థోమత లేక వెళ్లలేక పోయినట్లు తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు ఆదర్శ విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

దండేపల్లి, మార్చి26: దండేపల్లి మండలంలోని లింగాపూర్ ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు 9వతరగతి విద్యార్థులు నెట్‌బాల్ సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రామగిరి రమేశ్ బుధవారం తెలిపారు. ఈ నెల 27 నుంచి 30 వరకు హర్యానా రాష్ట్రంలోని భివానీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో సాయికుమార్, బన్నీ పాల్గొంటారని తెలిపారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపాల్ రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయుడు ముత్యం మహేందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

జన్నారం, మార్చి 26 : మండలంలోని కలమడుగు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు జిల్లాకు చెందిన రాష్ట్రీయ బాలికల సురక్షిత కార్యక్రమంలో భాగంగా ఆర్‌బీఎస్‌కే సహాయ అధికారి గౌరి శంకర్ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 24 మంది విద్యార్థులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కట్ట రాజమౌళి, రమేశ్, రాజేందర్, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

హాజీపూర్, మార్చి 26 : విద్యార్థులందరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని ఆర్బీఐ ఎల్డీవో దేబోజిత్, ఎల్డీఎం తిరుపతి అన్నారు. బుధవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ బ్యాంక్ ఖాతాను కలిగి ఉండాలని సూచించారు. బ్యాంక్‌ల సేవలు, వివిధ సేవలు, బీమా పథకాలు, రుణాలు, పొదుపు పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ నేరాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బ్యాంకు ఖాతాల్లో మోసాలకు గురైతే 1930 లేదా ఆర్బీఐ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, వీడ్స్ సీసీ రాజశేఖర్ వీడ్స్ సీఎఫ్ఎల్ కౌన్సిలర్ రవళి, శ్రీనివాస్ గౌడ్, మహేశ్, రాజేశ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేశ్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ లకు రక్షణ కల్పించడమే షీటీం లక్ష్యం

మందమర్రి, మార్చి 26 : ఆకతాయిల ఆటలు కట్టించి మహిళలకు రక్షణ కల్పించడమే షీటీం లక్ష్యమని సభ్యులు తెలిపారు. మందమర్రి పట్టణంలోని శివాని ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిల్లలకు 'గుడ్ టచ్ బ్యాడ్ టచ్' సైబర్ నేరాల నివారణపై వివరించారు. ఆకతాయిలు వేధిస్తే 6303923700 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు జ్యోతి, శ్రీలత, పాఠశాల ఇన్‌చార్జి రవీందర్, ఉపాధ్యాయులు కళాభారతి, ప్రియాంక, మల్లేశం, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

వేమనపల్లి, మార్చి 26 : మండలంలోని నీల్వాయి గ్రామంలో తలండి పెద్ద మల్లయ్య, తులిసక్క, వెంకన్న, మౌనిక, శ్యాంరావు, కామెర రజిత, మధుకర్, సువర్ణ, బోగారపు శంకర్, లక్ష్మీ, రాజ్‌కుమార్‌కు మంజూరైన రూ. 2,64,000 సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం మాజీ జడ్పీ టీసీ ఆర్. సంతోష్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ ఆలీ, నాయకులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

మజ్జిగ పంపిణీ చేస్తున్న సూరం రవీందర్‌రెడ్డి

తాండూర్, మార్చి 26 : మాజీ ఎంపీటీసీ సూరం రవీందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ఐబీలో బుధవారం అభిమానులు, యువనాయకులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, యువనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

భీమారం, మార్చి 26 : భీమారంలో బస్టాండ్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో మధుసూదన్, ఎంపీవో సతీశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ మూర్తి, ఎంపీడీవో సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్, షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రశంసా పత్రాలను అందిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

కాసిపేట, మార్చి 26 : కాసిపేట మండలంలోని సోమగూడెం, బెల్లంపల్లి రహదారి మధ్యలోని ప్రముఖ కల్వరీ చర్చిలో ప్రవీణ్, షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. ఫౌండేషన్ సేవలను అభినందించారు. బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 83 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందించారు. ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాస్పిటల్ ఏర్పాటు చేస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సిస్టర్ షారోన్ తెలిపారు. 20 ఏళ్లుగా పేదల కోసం అనేక సేవాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో పి. హరికృష్ణ, ఏసీపీ ఏ.రవికుమార్, మాజీ జడ్పీటీసీ కారుకూరి రాంచందర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముత్తినేని రవికుమార్, రెడ్ క్రాస్ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్, పెద్ద సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలి

మందమర్రిలో మాట్లాడుతున్న ఎన్నికల సాధన కమిటీ సభ్యులు

మందమర్రి, మార్చి 26: ఈ నెల 29న మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ఒక్కరోజు రిలే నిరాహార దీక్షలో అన్ని రాజకీయ, కుల, స్వచ్ఛంద, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఎన్నికల సాధన కమిటి సభ్యులు కోరారు. స్థానిక శ్రీకృష్ణ ఫంక్షన్ హాలులో బుధవారం సమావేశం నిర్వహించారు.

ఈజీఎస్‌ను పారదర్శకంగా నిర్వహించాలి

సామాజిక తనిఖీ ప్రజా వేదిక లో డీఆర్డీవో దత్తారాం

• కుమ్రం భీం ఆసిఫాబాద్ డీఆర్డీవో దత్తారాం

రెబ్బెన, మార్చి 26: ఉపాధి హామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు, సిబ్బందిని కుమ్రం భీం ఆసిఫాబాద్ డీఆర్డీవో దత్తారాం ఆదేశించారు. రెబ్బెనలో బుధవారం మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 24 గ్రామ పంచాయతీల్లో 2023-2024 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు, రికార్డులపై వారం రోజుల నుంచి సోషల్ అడిట్ నిర్వహించి ప్రజావేదికలో అధికారుల సమక్షంలో జరిగిన పనులు, ఖర్చు అయిన లెక్కలు వివరించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో 449 పనులకు గాను 5.25 కోట్ల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. కూలీల వేతనాల రూపంలో 3.47 కోట్ల రూపాయలు, మెటిరీయల్ రూపంలో 1.78 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్డీవో మాట్లాడుతు ఉపాధి హామీ పథకం పనులు ప్రణాళిక ప్రకారం చేయాలని, రికార్డులు సక్రమంగా ఉంచాలని, నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవహని హెచ్చరించారు. అవక తవకలకు పాల్పడిన వారి నుంచి రీకవరిలు, జరిమాణాలు విధించడంతో పాటు పలువురికి షోకాజ్ నోటీసులు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ మల్లేశ్, క్యూసీ రమేశ్, ఎస్ఆర్పీలు తిరుపతి, దేవేందర్, ఎంపీడీవోలు శంకరమ్మ, శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీవోలు రామ్మోహన్, బుచ్చన్న లతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, సామాజిక తనిఖీ బృందం, కూలీలు పాల్గొన్నారు.

మహిళ లు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

• మంచిర్యాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పితా మారంరెడ్డి

నస్పూర్, మార్చి 26 : నేటి సమాజంలో మహిళలు వారికున్న హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పితా మారంరెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో బేటి బచావో బేటి పడావో , జిల్లా మహిళా సాధికారత కేంద్రం, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి మెంటల్ హెల్త్ అండ్ లీగల్ రైట్స్ అవగాహన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ మోతీలాల్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉప వైద్యాధికారి అనితతో కలిసి హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో స్మార్ట్‌ఫోన్ వాడకం పెరగడం వల్ల మానవ సంబంధాలు బలహీన పడుతున్నాయని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురై నప్పుడు సహాయం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్ 14416ను సంప్రదించాలని తెలిపారు. పని ప్రదేశాల్లో మహిళల సమస్యలపై ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీలు, లోకల్ కంప్లయింట్ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందున్న ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు సునీల్ మహిళలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీవోఎన్‌సీడీ ప్రసాద్,మోటివేషనల్ స్పీకర్‌మధుకర్, ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ, టీచర్లు, ఆర్‌పీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

• ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్

కిరాణా దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏఎస్పీ చిత్తరంజన్

కెరమెరి, మార్చి 26: వ్యసనాలకు దూరంగా ఉంటూ యువత క్రీడలు, విద్యారంగంపై దృష్టి పెట్టాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ డీ.వీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వాంకిడి సీఐ సత్యనారాయణ, కెరమెరి ఎస్ఐ విజయ్ పోలీసు సిబ్బందితో కలిసి తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని లేండిగూడ, బోలపటార్ గ్రామాలను సందర్శించారు. లేండిగూడలో సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మద్యం విక్రయం, సేవించడం నిషేధించాలని తీర్మానించారు. పక్కనున్న బోలపటార్‌లోని దుకాణాల్లో దేశీదారు విక్రయిస్తున్నారని, దీంతో గ్రామంలోని యువకులు అక్కడికి వెళ్లి తాగుతున్నారని ఏఎస్పీ దృష్టికి మహిళలు తీసుకెళ్లారు. ఈ మేరకు బోలపటార్‌కు ఏఎస్పీ స్వయంగా వెళ్లి తనిఖీ చేశారు. 3 దుకాణాల్లో 56 దేశీదారు(మహారాష్ట్ర మద్యం) (90ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్తులు, యువత వ్యసనాలకు దూరంగా ఉంటేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తారని తెఎలిపారు. అనంతరం లేండిగూడలోని 40 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, వాలీబాల్ కిట్లను అందజేశారు.

దరఖాస్తు చేసుకోండి

కోటపల్లి/జన్నారం/కెరమెరి మార్చి 26 : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్, కట్టు మిషన్, సెల్‌ఫోన్ రిపేరింగ్, హౌస్ వైరింగ్, ఫోటోగ్రఫీ, టూవీలర్ మెకానిక్ ఉచిత శిక్షణకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ డైరెక్టర్ మహ్మమద్ గౌస్ ఒక ప్రకటనలో కోరారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం, బస్సు చార్జీలు, టూల్ కిట్స్‌తో పాటు శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రం అందజేయనున్నట్లు వివరించారు. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల లోపు వయసు ఉన్న యువతీ యువకులు, 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ల జిరాక్స్, 4 ఫొటోలతో వచ్చేనెల 5వ తేదీలోగా సంస్థ కార్యాలయమైన ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం సెల్ నం. 9949412159, 8985633226, 9441530494, 8096093085 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఇందిరమ్మ ఇ ండ్ల పరిశీలన

బెజ్జూర్, మార్చి 26 : మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇంటిని బుధవారం తహసీల్దార్ భూమేశ్వర్ పరిశీలించారు. సంబంధిత అధికారుల సమన్వయంతో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయనతో పాటు డీటీ భీమ్లా నాయక్, ఉన్నారు.

గంజాయిపై సమాచారం ఇవ్వాలి

• రూరల్ సీఐ అష్టలుద్దీన్

బస్తీవాసులతో మాట్లాడుతున్న రూరల్ సీఐ అష్టలుద్దీన్

బెల్లంపల్లి, మార్చి 26 : బస్తీల్లో ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించినా, రవాణా చేసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని రూరల్ సీఐ అష్టలుద్దీన్ తెలిపారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నం.2 ఇంక్లైన్ బస్తీలో బుధవారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. యువత చెడు అలవాట్లు, గంజాయి, మద్యం, డ్రగ్స్‌కు బానిసై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొత్త వ్యక్తులు, నేరస్తులు బస్తీల్లో షెల్టర్ తీసుకుని ఉంటే సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని 45 బైక్‌లు, 3 ఆటోలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో టూటౌన్, తాళ్లగురిజాల, నెన్నెల ఎస్ఐలు మహేందర్, రమేశ్, ప్రసాద్, రూరల్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

చదువు నేర్పించాలి

• జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్

కాసిపేట, మార్చి 26 : అమ్మా నాన్నలకు చదువు నేర్పించాలని విద్యార్థులకు వయోజన జిల్లా విద్యాధికారి పురుషోత్తం నాయక్ సూచించారు. బుధవారం కాసిపేట మండలంలోని ముత్యంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ విద్యార్థులతో అమ్మా నాన్న చదువుపై అవగాహన కల్పించారు. కాసిపేట ఎంతోమో ముక్తవరం వెంకటేశ్వర స్వామి చేతుల మీదగా వయోజన విద్య వాచకాన్ని, పెన్సిల్, రబ్బరు విద్యార్థులకు అందజేశారు. వాచకాన్ని బోధించడంపై డీఆర్పీ బండ శంకరి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య డీఆర్పీలు అశోక్ రావు, సుమన్, పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ గోపాల్, జ్యోతి, మాధవీలత, తిరుపతి పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

కేకేఓసీని పరిశీలిస్తున్న జీఎం సేఫ్టీ కార్పొరేట్ శ్రీనివాస్

మందమర్రి, మార్చి 26: సింగరేణిలోని అన్ని విభాగాల ఉద్యోగులు సమష్టిగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని సింగరేణి జీఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్ సూచించారు. సింగరేణి మందమర్రి ఏరియాలోని కేకేఓసీని ఆయన సందర్శించారు. రివ్యూ పాయింట్ నుండి అధికారులతో కలసి పని స్థలాలను, రక్షణ చర్యలను పరిశీలించారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో రక్షణ చర్యల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తితో పాటు రక్షణకు ప్రథమ ప్రాధ్యాన్యత ఇవ్వాలన్నారు. అలాగే ఓసీతో పాటు భూగర్భ గనులలో రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని, సంబంధిత అధికారులు, సూపర్‌వైజర్లు పని స్థలాలను పరిశీలించిన అనంతరం ఉద్యోగులను అనుమతించాలని ఆయన సూచించారు. గనుల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యల పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ రఘుకుమార్, కేకేగ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్‌మోటూ జీఎం విజయప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, అన్ని గనుల రక్షణాధికారులు, డిపార్ట్‌మెంట్‌ల ఇంజినీర్లు పాల్గొన్నారు.

31 లోగా దరఖాస్తు చేసుకోవాలి

రెబ్బెన, మార్చి 26: ఉద్యోగ విరమణ పొంది ఇప్పటి వరకు సీపీఆర్ఎంఎస్ హెల్త్ కార్డు లేని విశ్రాంత ఉద్యోగులు ఈ నెల 31వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. మార్చి 31వ తేది తరువాత దరఖాస్తు చేసుకొవటానికి అవకాశం ఉండదన్నారు. సీపీఆర్ఎంఎస్ దరఖాస్తు ఫారాలు మూడు సెట్‌లు, ఉద్యోగి, ఉద్యోగి భార్య, నామిని ఒక్కరికి ఐదు ఫోటోలు, మూడు అధార్‌కార్డులు, పేరు తొలగింపు జిరాక్సు మూడు సెట్‌లు, జాయింట్ అకౌంట్ బ్యాంక్ బుక్ జిరాక్సు మూడు సెట్‌లు, ఎస్‌బిఐ లో 60వేల రూపాయలు చెల్లించిన రసీదు, కుటుంబంలో దివ్యాంగులు ఉంటే ఒక్కరికి రూ.20 వేలు చెల్లించి రసీదు తీసుకొవాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులు గతంలో పని చేసిన గనులు, డిపార్టుమెంట్‌లలో అందించాలని సూచించారు.

గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

శ్రీరాంపూర్, మార్చి 26 : శ్రీరాంపూర్ ఓసీపీ, ఆర్కే 8 గని, డిస్పెన్సరీ సెక్యూరిటీ డిపార్ట్‌మెంటుల్లోని గైర్హాజరు కార్మికులకు బుధవారం జీఎం ఆఫీస్‌లో అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. డీ